INTERNATIONAL YOGA DAY ON 21-06-2019



## PERSONALITY DEVELOPMENT PROGRAMME ORGANISED BY NSS IN ASSOCIATION WITH RDT ON HUMAN VALUES ON 10-07-2019.

### 'మానవతా విలువలు అలవర్చుకోవాలి'



**విద్యార్థులకు మానవవిలువలపై అవగాహన కల్పిస్తున్న ఆర్డీటీ ఏడీ**

**ఉరవకొండ :** ప్రతి ఒక్కరు విద్యార్థి దశలోనే మానవ విలువలు అలవర్చుకుని ఇతరులకు సాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని ఆర్డీటీ హెచ్‌ఆర్‌డీ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ నిరంజన్ పిలుపు నిచ్చారు. ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆర్డీటీ ఆధ్వర్యంలో మానవతా విలువలపై విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. ఈసెమినార్‌కు కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్డీటీ ఏడీ మాట్లాడుతూ ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం రూ.1.50కోట్లు ఆర్డీటీ కేటాయించిందన్నారు. ఈ మొత్తంలో నుంచి విద్యార్థులకు వివిధ రంగాల్లో నైపుణ్యత సాధించడానికి సమాజంలో తమపాత్ర ఏవిధంగా నిర్వహించాలో వివరించడానికి రూ.10లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు సుధాకర్, పరమేష, అధ్యాపకులు రాజశేఖర్, పీడీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**PERSONALITY DEVELOPMENT PROGRAMME ORGANISED BY NSS IN ASSOCIATION WITH RDT ON HUMAN VALUES ON 10-07-2019.**

## నైపుణ్యాలు పెంచుకుంటేనే ఏ రంగంలోనైనా రాణిస్తారు..!

### -ఆర్డీటీ ఆవగాహన సదస్సులో ప్రిన్సిపాల్ జి.రామక్రిష్ణ

**ఉరవకొండ, జూలై 10 ప్రభాతవార్త**

విద్యార్థులు చదువుతోపాటు ఇష్టమైన రంగంలో నైపుణ్యాలు పెంచుకుంటేనే జీవితంలో రాణించగలుగుతారని ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి. రామక్రిష్ణ సూచించారు. పట్టణంలోని స్థానిక డిగ్రీ కళాశాలలో బుధవారం ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో 'ఆర్డీటీ సంస్థ–మానవ విలువలు' అనే అంశంపై సంస్థ అవగాహన సదస్సు నిర్వహించగా సంస్థ హెచ్ఆర్డీ అసిస్టెంట్ డైరెక్టర్ నిరంజన్, బిల్డింగ్స్ డైరెక్టర్ రాఘవేంద్ర, ఏటీఎల్ సుశీల, నిర్మాణ విభాగం సూపర్వైజర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ హెచ్ఆర్డీ ఏడీ మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థను స్థాపించడానికి విన్సెంట్ ఫెర్రర్ 1960 దశకంలో అడుగుపెట్టిన సమయంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఈ రోజు ఈ సంస్థను ఇంత పెద్దఎత్తున నిర్వహించడానికి కారణభూతులయ్యారని ఆయన పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆర్డీటీ సంస్థ డిగ్రీ కళాశాలకు ఇదివరకే ఒక బ్లాక్‌ను నిర్మించి ఇవ్వడంతోపాటు ప్రస్తుతం రూ.1.5 కోట్లతో అదనపు తరగతి గదుల సముదాయాన్ని నిర్మించి ఇస్తోందని వివరించారు.

## INDUCTION PROGRAMME TO NEWLY JOINED FIRST YEAR STUDENTS ON 07-08-2019

# మంచి ప్రవర్తనతో చదువుపై దృష్టి పెట్టి రాణించండి..!

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామక్రిష్ణ**

**డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన**




మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామక్రిష్ణ...

**ఉరవకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త**

మంచి ప్రవర్తన కలిగివుండి కళాశాలలో లభించే వనరులు, సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాగా చదివి భవిశత్తుకు బంగారు బాట వేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామక్రిష్ణ సూచించారు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హాజరైన విద్యార్థులకు డిగ్రీలో కోర్సుల ప్రాథమిక నిబంధనలన గూర్చి వివరించారు. డిగ్రీ అనేది భవిశత్తును నిర్ణయించి విద్యార్థని ప్రతి ఒక్కరూ ఇతర ప్రాపకాల జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టి సారించి మంచి మార్కులతో ఉత్తీర్ణులై ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డా॥జి.శైలజ మాట్లాడుతూ కళాశాలలో అన్ని కోర్సులకు ప్రత్యేకంగా విభాగాలు ఉన్నాయని వాటి ముఖ్య అధ్యాపకుల ద్వారా తెలియని విషయాలు తెలుసుకొని వారి సూచనల మేరకు నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు గోపాల్‌రెడ్డి, పీడీ వెంకటేశులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రాజేష్, హరిప్రసాద్, యం.ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

**GOVERNMENT DEGREE COLLEGE, URAVAKONDA**

**Induction programme to newly joined first year students on 07-08-2019.**

# నైపుణ్యం మెరుగుపరచుకుంటే భవిష్యత్తు

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** డిగ్రీ పట్టాను అందుకునే సమయానికి ప్రతి విద్యార్థి ఉపాధిని సొంతం చేసుకునే దిశగా నైపుణ్యం మెరుగుపరచుకుంటేనే భవిష్యతు ఉంటుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని కళాశాలలో ఆయా గ్రూపుల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన నూతన విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాలలో అమల్లో ఉండే నియమావళిని వారికి తెలిపారు. గుణాత్మక బోధనకు అధిక ప్రాధాన్యం ఇచ్చే విధంగా ప్రణాళిక రూపొందించామన్నారు. కార్యక్రమంలో ఆ కళాశాల ఉప ప్రిన్సిపల్ శైలజ, జేకేసీ సమన్వయకర్త నారాయణ, ఐక్యూఏసీ సమన్వయకర్త సహదేవుడు, గ్రంథ పాలకురాలు అరుణ జ్యోతి, అధ్యాపకులు గోపాల్‌రెడ్డి, ఓబుళేసు, పీడీ వెంకటేశులు, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్తలు రాజేష్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రామకృష్ణ

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా క్రీడా దినోత్సవం

ఉరవకొండ, ఆగస్టు 29 ప్రభాతవార్త



నడక పందెంలో పాల్గొన్న విద్యార్థులు

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి. రామక్రిష్ణ ఆధ్వర్యంలో అధ్యాపకుల బృందంతోపాటు విద్యార్థినీ విద్యార్థులు 10,00 అడుగుల నడకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా భారత ప్రజలందరూ ఆరోగ్యవంతమైన జీవనం గడపాలన్న ఉద్దేశంతో దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ఫిట్ ఇండియా ఉద్యమంలో భాగంగా సామూహిక యోగ, ధ్యానం, సూర్యనమస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి. రామక్రిష్ణ మాట్లాడుతూ వ్యాయామం చేయడం ద్వారా అందరూ ఆరోగ్యంగా ఉంటారని మనుషులు ఆరోగ్యంగా ఉంటేనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. క్రీడాకారులు ప్రతిఒక్కరూ క్రీడాస్ఫూర్తి కలిగి వుండాలని కళాశాల పీడీ యం. వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా హాకీపితామహుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు దూరదర్శన్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ ఫిట్ ఇండియా కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అందరూ కలిసి వీక్షించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా॥జి. శైలజ, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



హాకీ పితామహుడు ధ్యాన్‌చంద్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, పీడీ తదితరులు

NATIONAL SPORTS DAY ON 29-08-2019

**GOVERNMENT DEGREE COLLEGE, URAVAKONDA**

Making of clay ganesha idol competition on the account of Vinayaka chavithi on 31-08-2019.



# మట్టి వినాయక విగ్రహాలే శ్రేయస్కరం

ఉరవకొండలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రామకృష్ణ

బెళుగుప్పలో మట్టి విగ్రహాలు తయారుచేస్తున్న విద్యార్థులు

**ఉరవకొండ,ఆగస్టు 31:** ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు పర్యావరణానికి హానికరమని, మట్టి వినాయక విగ్రహాలే శ్రేయస్కరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో శనివారం పర్యావరణ రహిత వినాయక చవితి కార్యక్రమాన్ని నిర్వహించారు. మట్టి వినాయక విగ్రహాల పోటీలను నిర్వహించారు. నాగరాజు బృందం మొదటి స్థానం, వందన ద్వితీయ స్థానం నిలువగా శ్రావణి తృతీయ స్థానంలో నిలిచారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శైలజ, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లుగా ఉచితంగా పంపిణీ

**బెళుగుప్ప :** పర్యావరణ పరిరక్షణకు స్థానిక సన్‌రైజర్ ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రతిఏటా మట్టి విగ్రహాలను తయారుచేస్తూ ఉచితంగా పంపిణీచేస్తోంది. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పాఠశాలలో విగ్రహాలను మట్టితో తయారుచేసి పంపిణీకి సిద్ధంగా ఉంచారు. ప్లాస్టర్‌ఆఫ్ ప్యారిస్ విగ్రహాల నిమజ్జనంతో జలాలన్నీ పాడవుతాయని, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఐదేళ్లుగా మట్టి విగ్రహంతో పాటు ఒక్కో మొక్కను ఉచితంగా అందిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ మారెన్న తెలిపారు. ప్రతి యేటా సుమారు 500విగ్రహాలు పంపిణీచేస్తున్నారు.

**GOVERNMENT DEGREE COLLEGE, URAVAKONDA**

MAKING OF CLAY GANESHA IDOL COMPETITION ON THE ACCOUNT OF VINAYAKA CHAVITHI ON 31-08-2019.



# మట్టి విగ్రహాలు.. పర్యావరణానికి మేలు

విగ్రహాల ప్రదర్శనను ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ రామకృష్ణ

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం మట్టితో వినాయక ప్రతిమలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను ప్రిన్సిపల్ రామకృష్ణ ప్రారంభించారు. మట్టి విగ్రహాలను పూజించడానికి యువత ముందుకు వస్తే సమాజంలో మార్పు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. బీజెడ్‌సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న శ్రావణి, గౌతమి అనే విద్యార్థినులు రావి చెట్టు ఆకులతో తయారు చేసిన వినాయకుని చిత్రం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శైలజ, పీడీ వెంకటేష్ పాల్గొన్నారు.

రావి ఆకులతో తయారు చేసిన వినాయక చిత్రాన్ని చూపుతున్న విద్యార్థినులు

**GOVERNMENT DEGREE COLLEGE, URAVAKONDA**

MAKING OF CLAY GANESHA IDOL COMPETITION ON THE ACCOUNT OF VINAYAKA CHAVITHI ON

31-08-2019.



# మట్టి గణపతులనే పూజిద్దాం

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రామకృష్ణ

ఉరవకొండ: పర్యావరణానికి హాని చేసే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను వాడకుండా మట్టితో చేసిన విగ్రహాలనే పూజిద్దామని ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.రామకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక డిగ్రీ కళాశాలలో పర్యావరణ హిత వినాయక చవితి నిర్వహణ చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఇందులో విద్యార్థుల చేత మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేయించి వాటిని అధ్యాపకులకు అందించారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించి వాటినే నిమజ్జనం చేయాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ఉప ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# ఓజోన్ పొర రక్షణతోనే మనుగడ

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** సూర్యుని అతినీలలోహిత కిరణాలను అడ్డుకుంటూ భూమికి రక్షణ కల్పిస్తున్న ఓజోన్ పొరను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి మనిషిపై ఉందని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, ఉప ప్రిన్సిపల్ శైలజ, లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గణేష్‌బాబు, దివాకర్ పేర్కొన్నారు. సోమవారం స్థానికి డిగ్రీ కళాశాలలో ఓజోన్ దినోత్సవాన్ని లయన్స్ క్లబ్‌తో కలిసి నిర్వహించారు. ఓజోన్ పొర లేకపోయుంటే భూమిపై జీవజాలం ఎప్పుడో అంతరించిపోయేదన్నారు. అయితే ఓజోన్ పొర క్షీణతకు గురవుతున్న విషయాన్ని విద్యార్థులు, యువత గుర్తించాలన్నారు. ఎక్కువగా రసాయన సమ్మేళనాలను వినియోగించడం వల్ల ఆ పొర క్షీణతకు గురవుతోందని తెలిపారు. అంతకుముందు ఓజోన్ పొర రక్షణపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి లక్ష్మీనారాయణ, జిల్లా ఛైర్మన్ నూర్ మహమ్మద్, సభ్యుడు జీకే శ్రీధర్, జవివే ప్రతినిధి అమరేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

Date : 17/09/2019 EditionName : ANDHRA PRADESH ( ANANTAPUR, URAVAKONDA ) PageNo : Page 02

# ఓజోన్ పొరను కాపాడుకుందాం

ఉరవకొండ: సూర్యుని అతి నీలలోహిత కిరణాలను అడ్డుకుంటూ భూమికి రక్షణ కల్పిస్తున్న ఓజోన్ పొరను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని ఉరవకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు గణేష్‌బాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణలు అభిప్రాయపడ్డారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓజోన్ దినోత్సవాన్ని లయన్స్‌క్లబ్, రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ ఓజోన్ పొర లేకపోతే జీవజాలం ఎప్పుడో నశించి పోయేదన్నారు. ఓజోన్ పొర క్షీణించకుండా రక్షణ కల్పించుకోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలన్నారు. విద్యార్థులు ఓజోన్ పొర క్షీణత తమ చుట్టూ ఉన్న ప్రజలకు తెలియచేసి జాగృతం చేయాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పీజీఎస్ నూర్‌మహ్మద్, చిట్టాదివాకర్, జీకె శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వం పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.



**విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, లయన్స్ సభ్యులు**

# ఓజోన్ పొర రక్షణతోనే మనుగడ

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** సూర్యుని అతినీలలోహిత కిరణాలను అడ్డుకుంటూ భూమికి రక్షణ కల్పిస్తున్న ఓజోన్ పొరను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి మనిషిపై ఉందని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, ఉప ప్రిన్సిపల్ శైలజ, లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గణేష్‌బాబు, దివాకర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ఓజోన్ దినోత్సవాన్ని లయన్స్ క్లబ్‌తో కలిసి నిర్వహించారు. ఓజోన్ పొర లేకపోయుంటే భూమిపై జీవజాలం ఎప్పుడో అంతరించిపోయేదన్నారు. అయితే ఓజోన్ పొర క్షీణతకు గురవుతున్న విషయాన్ని విద్యార్థులు, యువత గుర్తించాలన్నారు. ఎక్కువగా రసాయన సమ్మేళనాలను వినియోగించడం వల్ల ఆ పొర క్షీణతకు గురవుతోందని తెలిపారు. అంతకుముందు ఓజోన్ పొర రక్షణపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి లక్ష్మీనారాయణ, జిల్లా ఛైర్మన్ నూర్ మహమ్మద్, సభ్యుడు జీకే శ్రీధర్, జవివే ప్రతినిధి అమరేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓజోన్ పొరను కాపాడుకుందాం

**ఉరవకొండ:** సూర్యుని అతి నీలలోహిత కిరణాలను అడ్డుకుంటూ భూమికి రక్షణ కల్పిస్తున్న ఓజోన్ పొరను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని ఉరవకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు గణేష్‌బాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణలు అభిప్రాయపడ్డారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓజోన్ దినోత్సవాన్ని లయన్స్‌క్లబ్, రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ ఓజోన్ పొర లేకపోతే జీవజాలం ఎప్పుడో నశించి పోయేదన్నారు. ఓజోన్ పొర క్షీణించకుండా రక్షణ కల్పించుకోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలన్నారు. విద్యార్థులు ఓజోన్ పొర క్షీణిత తమ చుట్టూ ఉన్న ప్రజలకు తెలియచేసి జాగృతం చేయాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పీజీఎస్ నూర్‌మహ్మద్, చిట్టాదివాకర్, జీకె శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వం పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.



**విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, లయన్స్ సభ్యులు**

సాక్షి
అనంతపురం
Tue, 17 September 2019
https://epaper.sakshi.com/c/43732070

# లింగవివక్ష నిర్మూలనపై అవగాహన సదస్సు

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆర్‌డీటీ, కళాశాల మహిళా సాధికారిత విభాగం నేతృత్వంలో లింగవివక్ష నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా ఇంకా గ్రామాల్లో లింగ వివక్ష కొనసాగుతోందన్నారు. కళాశాల ఉప ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ మాట్లాడుతూ స్త్రీ అంటే సహనం, దయ, జాలి, కరుణ, పట్టుదల, ఓర్పు అని అభివర్ణించారు. ఆర్‌డీటీ ఎటీఎల్ అనిత మాట్లాడుతూ లింగ వివక్ష కారణంగా ఎంతో మంది మహిళలు అభద్రత భావంతో ఉన్నారన్నారు.

సాక్షి అనంతపురం
Thu, 19 September 2019
https://epaper.sakshi.com/c

గురువారం 19 సెప్టెంబరు 2019

# చదువుతోనే లింగ వివక్ష దూరం

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** సాంకేతిక పరిజ్ఞానంతో సమాజం నాగరికంగా ముందుకు సాగుతున్నా.. నేడు కూడా స్త్రీల పట్ల లింగవివక్షత కొనసాగడం బాధాకరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, ఉప ప్రిన్సిపల్ శైలజ, మహిళా సాధికారిత విభాగం కన్వీనరు విజయలక్ష్మి, ఆర్డీటీ ప్రతినిధి అనిత పేర్కొన్నారు. ఆర్డీటీతో కలిసి కళాశాల మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సదస్సును నిర్వహించారు. ఇక్కడ వారు మాట్లాడారు. వివక్షతను పోగొట్టాలంటే ప్రతి విద్యార్థిని అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని చక్కగా చదువుకోవాలన్నారు. చదువు పరంగా బాగా అభివృద్ధిని సాధిస్తే కాలక్రమంలో దానిని పోగొట్టడానికి వీలుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీటీ ఏటీఎల్ సుశీల, కళాశాల అధ్యాపకులు, పీడీ వెంకటేశులు, ఎన్ఎస్ఎస్ పీవోలు రాజేష్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఉప ప్రిన్సిపల్ శైలజ

ఈనాడు
epaper.eenadu.net

# సేవాభావాన్ని అలవరచుకోండి




పట్టణంలో మహాత్మా కళాశాలల విద్యార్థుల ప్రదర్శన

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** విద్యార్థులు కళాశాల స్థాయి నుంచే సమాజ సేవలో పాలుపంచుకోవడం ద్వారా భవిష్యత్తులో క్రమశిక్షణలో నడవడానికి అవకాశం కలుగుతుందని ప్రభుత్వ డిగ్రీ, బాలుర, బాలికల జూనియర్ కళాశాలలు, మహాత్మా డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు రామకృష్ణ, మమత, కేకే ప్రసాద్, బసవరాజు పేర్కొన్నారు. మంగళవారం ఆయా కళాశాలల్లో వేర్వేరుగా జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కళాశాలల్లో చదువుకోవడంతో పాటు సమాజసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అందుకు వేదికగా ఎన్‌ఎస్‌ఎస్‌ను ఎంచుకోవాలన్నారు.

అంతకు ముందు మహాత్మా కళాశాలల విద్యార్థులు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప ప్రిన్సిపల్ శైలజ, ఎన్‌ఎస్‌ఎస్ పీవోలు రాజేష్, హరిప్రసాద్, మహాత్మా కళాశాలల ఎన్‌ఎస్‌ఎస్ పీవోలు హనుమన్న, నూర్‌బాషా, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

Date : 25/09/2019 EditionName : ANDHRA PRADESH( ANANTAPUR, URAVAKONDA )
PageNo : 01

# సేవాభావం, క్రమశిక్షణకు మారుపేరు ఎన్‌ఎస్‌ఎస్



**మానవహారం నిర్మించిన విద్యార్థులు**

**ఉరవకొండ:** సేవాభావం, క్రమశిక్షణకు మారుపేరుగా ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు నిలుస్తారని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ సేవా పథక దినోత్సవం (ఎన్ఎస్ఎస్) సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు మహాత్మ డిగ్రీ కళాశాల విద్యార్థులు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రాజేష్, హరిప్రసాద్‌ల ఆధ్వర్యంలో జరిగిన సభలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములు కావడానికి ఎన్సీసీలో చేరాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మహాత్మ డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ల హనుమన్న, నూర్‌బాషా, జోసఫ్‌ల ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ కేకే ప్రసాద్, బసవరాజులు పాల్గొన్నారు.

సాక్షి అనంతపురం
Wed, 25 September 2019
https://epaper.sakshi.com/c/43984902

ఈనాడు
epaper.eenadu.net

గురువారం 3 అక్టోబరు 2019

...సభలు

...ంలో గ్రామాల్లో ...యడానికి గురు ...ట్లు ఎంపీడీవో ... అధికారులు ...ారు.

# ఉరవకొండ

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల వితరణ

**ఆముదాలవీధి (పామిడి)**: ప్రజా సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో తమ సంస్థ ముందంజలో ఉందని పీజేఆర్ సామాజిక సేవా సంస్థ సభ్యుడు పత్రా పుల్లయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆముదాలవీధిలో నగర పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న 35 మంది పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను వితరణ చేశారు. సంస్థ సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



ఉరవకొండ: ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రదర్శన




ఉరవకొండ: లయన్స్‌క్లబ్ ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎస్ఐ ధరణిబాబు



ఉరవకొండ గ్రామీణం: పెద్దకౌకుంట్ల వీహెచ్‌సీలో..

# జాతిపిత ఆశయ సాధనకు కృషి

## ఘనంగా మహాత్ముడి జయంతి




బ్రిటీష్ సామ్రాజ్యవాదుల నుంచి దేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించడంలో కీలకపాత్ర పోషించిన జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని వక్తలు పిలుపునిచ్చారు. గాంధీజీ 150వ జయంతి వేడుకలను ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా బుధవారం వైభవంగా నిర్వహించారు. జాతిపిత చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన స్వచ్ఛతకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని, దానిని నేడు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్లాస్టిక్‌ను నియంత్రించడాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. మొక్కలు నాటారు. ప్రదర్శనలు నిర్వహించారు

– న్యూస్‌టుడే బృందం



వజ్రకరూరు: గడేహోతూరులో గాంధీ విగ్రహం వద్ద చిన్నారులు, గ్రామస్థులు

Date : 03/10/2019 EditionName : ANDHRA PRADESH( ANANTAPUR, URAVAKONDA ) PageNo : 02

12 ఆంధ్రజ్యోతి
అనంతపురం • గురువారం
3 అక్టోబరు 2019
www.andhrajyothy.com

# ఉరవకొండ

నియోజకవర్గం

ఉరవకొండ - విడపనకల్లు - వజ్రకరూరు - బెళుగుప్ప - కూడేరు

### టిప్పర్ బోల్తా.. తప్పిన ప్రమాదం

కూడేరు, అక్టోబరు2: మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామ సమీపంలో అనంతపురం-బళ్ళారి ప్రధాన రహదారిపై బుధవారం టిప్పర్ అదుపుతప్పి బోల్తాపడింది. అయితే ఎవరికి ఏ ప్రమాదం జరగలేదు. వెంటనే హైవే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

### జీడిపల్లి రిజర్వా...

బెళుగుప్ప, అ... ర్వాయర్‌లో 1.514... సీఈ ఏఈ పర్యు... ఇన్‌ఫ్లో 960క్యూ... 1100క్యూసెక్కులు ... 1100క్యూసెక్కుల ...

సినిమా గైడ్
ఉరవకొండ
బాలాజీ - సైరా
మల్లేశ్వర - సాహో

### మండలంలో భారీ వర్షం

విడపనకల్లు, అక్టోబరు2: మండలంలో బుధవారం ఉదయం భారీ వర్షం కురిసింది. ఆర్ కొట్టాల, గడేకల్లు, జనార్థనపల్లి, పాలికి, విడపనకల్లు, కొట్టాలపల్లి గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. పత్తి, జొన్న, మొక్క జొన్న పంట పొలాలు నీటితో మునిగిపోయాయి. గడేకల్లు, ఆర్ కొట్టాల మధ్యలో ఉప్పు వంక ఉధృతంగా ప్రవహించడంతో ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలో 44.2 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

### 11మంది విద్యుత్ ఉద్యోగులు బాధ్యతలు

వజ్రకరూరు, అక్టోబరు2: మండలంలోని వెంకటాంపల్లి, చాబాల, వజ్రకరూరు సబ్‌స్టేషన్ పరిధిలో విధులను నిర్వహించడానికి బుధవారం 11 మంది లైన్‌మెన్లు బాధ్యతలు తీసుకున్నట్లు ఏఈ షఫి తెలిపారు. ఆయా గ్రామాల్లో విద్యుత్ సమస్యలపై లైన్‌మెన్లు విధులు నిర్వహిస్తారన్నారు. చాలా రోజులుగా ఖాళీగా ఉన్న లైన్‌మెన్ పోస్టులను గ్రామ సచివాలయంలో పరీక్షలలో పాల్గొని ఉత్తీర్ణత సాధించి విద్యుత్ ఉద్యోగులుగా నియమితులయ్యారని ఏఈ తెలిపారు.

### గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

కూడేరు, అక్టోబరు2: మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం ఐసీడీఎస్ ది పోత్సవం, గాంధీజయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీదేవి, సీడీపీఓ ఢిల్లేశ్వరి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.. గర్భిణులు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అనంతరం గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి చిన్నారులకు కేకులు, మిఠాయిలు పంపిణీ చేశారు.

## చిరస్మరణీయుడు మహాత్ముడు



ఉరవకొండలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్



వెలిగొండ అంగన్‌వాడీ కేంద్రంలో గాంధీ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం



గడేహోతూరులో గాంధీవిగ్రహం వద్ద విద్యార్థుల నివాళి

- ప్రతిఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలి
- వక్తల పిలుపు
- ఘనంగా గాంధీజీ జయంతి

ఉరవకొండ, అక్టోబరు2: మహాత్మా గాంధీ చిరస్మణీయుడని, ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని వక్తలు పిలుపునిచ్చారు. పట్టణంలో లయన్స్ క్లబ్, ప్రభుత్వ డిగ్రీకళాశాల, తహసీల్దారు కార్యాలయం, విశ్రాంతి ఉద్యోగుల భవనంలో బుధవారం వేరువేరుగా గాంధీ జయంతిని నిర్వహించారు. లయన్స్ క్లబ్ వారు స్థానిక జూనియర్ కళాశాల నుంచి గాంధీ చౌక్ వరకూ ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీని ఎస్ఐ ధరణీబాబు ప్రారంభించారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళలర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన సేవల్ని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఆయన్నన ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఇక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు వాణిశ్రీ, డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ర్యాలీగా వెళ్లి జాతీయ రహదారిలో మానవహారంగా ఏర్పడ్డారు. తర్వాత హెన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమాలలో వైస్ ప్రిన్సిపాల్ శైలజ, అధ్యాపకులు గోపాల్‌రెడ్డి, నాగప్పా, లయన్స్ క్లబ్ సభ్యులు గణేష్‌బాబు, దివాకర్, లక్ష్మీనారాయణ, శ్రీధర్, నూర్ మహమ్మద్, నాగభూషణం, విశ్రాంతి ఉద్యోగులు కిష్టప్ప, వెంకటస్వామి, పోతప్ప, సర్వేయర్ మస్తానయ్య, ఆర్ఐ నరేష్ పాల్గొన్నారు.

ఉరవకొండటౌన్: మండలంలోని పెద్దకౌకుంట్ల, వెలిగొండ, ఆమిద్యాల, చిన్నముష్టూరు గ్రామాల్లో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. పెద్దకౌకుంట్లలో పీహెచ్‌సీ వైద్యుడు రంజిత్ కుమార్, వెలిగొండలో అంగన్‌వాడీ టీచర్ పద్మావతి గాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

కూడేరు: మండలంలోని కరుట్లపల్లిలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. డీసీఎంఎస్ మాజీ సభ్యుడు సోమర జయచంద్ర నాయుడు స్థానిక గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే నాయిబ్రహ్మణుల సంఘం వారు కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాంధీ జయంతి సందర్భంగా రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్డును పంపిణీ చేశారు. సంఘం మండలాధ్యక్షుడు కడదరకుంట నాగరాజు, సభ్యులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గడేహోతూరు, కొనకొండ్ల, వజ్రకరూరులో గ్రామస్థులు, విద్యార్థులు స్థానిక గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అహింసా మార్గంలో బ్రిటీష్ సామ్రాజ్య పాలనకు వ్యతిరేకంగా గాంధీ చేసిన ఉద్యమాలను కొనియాడారు. కార్యక్రమంలో ఆయా కార్యాలయ సిబ్బం ది పాల్గొన్నారు. అలాగే గాంధీ జయంతిని పురస్కరించుకొని కొనకొండ్ల గ్రామంలోని సీహెచ్‌సీలో కునీ ఆపరేషన్ థియేటర్‌ను మాజీ ఎమ్మెల్సీ శివరామిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండలంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ సచివాలయాల్లో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యోద్యమంలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. బెళుగుప్పలో ఉన్నత పాఠశాల, కేజీబీవీ , శ్రీనివాస విద్యానికేతన్, సన్‌రైజర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, చిన్మయి విద్యానికేతన్ పాఠశాలలో జయంతి వేడుకలు నిర్వహించారు. కరెస్పాండెంట్‌లు శ్రీనివాసులు, మారెన్న, పూర్వ విద్యార్థులు మల్లికార్జున, అమీర్, కిష్టప్ప, రుద్రమణి, దుర్గన్న, పర్వతప్ప, తదితరులు పాల్గొన్నారు.

01-10-2019

7

# పర్యావరణ సమతుల్యతకు పాటుపడదాం




అవగాహన కల్పిస్తున్న ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ గోపాల్ రెడ్డి

పర్యావరణ సమతుల్యత ప్లాస్టిక్ నిషేధంతోనే సాధ్యమవుతుందని ఉరవకొండ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం పేర్కొన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై కళాశాలలో జరిగిన చైతన్య సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, ఉరవకొండ, ఉరవకొండ గ్రామీణం



ఈనాడు
epaper.eenadu.net

4 శుక్రవారం 4 అక్టోబరు 2019

# ఉరవకొండ

## ప్రశాంతంగా మెలగండి

ఉరవకొండ: గ్రామంలో ఘర్షణ వాతావరణానికి అవకాశం లేకుండా ప్రతిఒక్కరూ ప్రశాంత వాతావరణంలో మెలగాలని ఎస్ఐ ధరణిబాబు సూచించారు. గురువారం మండలంలోని వై.రాంపురంలో నాకాబందీని నిర్వహించారు. గ్రామంలో ఆయన వజ్రకరూరు, విడపనకల్లు ఎస్ఐలు గోపీ, వెంకటస్వామి, పోలీసు సిబ్బందితో కలిసి అనుమానిత ప్రదేశాల్లో సోదాలు నిర్వహించారు.

## అర్హులందరికీ రైతు భరోసా

వజ్రకరూరు: మండలంలో అర్హులందరికీ రైతు భరోసా పథకం కింద సాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఏవో వెంకటరమణ తెలిపారు. వ్యవసాయ కార్యాలయంలో గురువారం ఏవో ఆధ్వర్యంలో ఎంపీఈవోలతో పాటు గ్రామ వాలంటీర్లతో సమావేశమయ్యారు. రైతులు ఇచ్చిన నకళ్లను పరిశీలించి సమగ్రంగా ఉన్న వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయించారు.

# పర్యావరణ పరిరక్షణతోనే మనుగడ

## ప్లాస్టిక్ నిషేధంపై 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధ్యాపకుడు సూగప్ప

ఉరవకొండ, ఉరవకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పర్యావరణ సమతుల్యత ప్లాస్టిక్ నిషేధంతోనే సాధ్యమవుతుందని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ఉరవకొండ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కళాశాలలో ప్లాస్టిక్ నిషేధంపై నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వినియోగం భారీగా పెరిగిందన్నారు. ఈ పరిణామం వల్ల మానవ జాతి మనుగడతో పాటు భూమిపై ఉన్న సమస్త జీవ రాశుల ఉనికి కూడా ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. అందువల్ల ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. హిందీ అధ్యాపకులు హరిప్రసాద్ మాట్లాడుతూ భూమి ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు వాతావరణ సమతుల్యత దెబ్బతినడం వల్ల నాలుగు సార్లు ప్రళయం వచ్చిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని తెలిపారు. ఐదో సారి ప్రళయం వస్తే మాత్రం దానికి ప్రధాన కారణం ప్లాస్టిక్ వినియోగమే అన్నారు.

సదస్సుకు హాజరైన విద్యార్థులు

రసాయన శాస్త్ర అధ్యాపకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ. . కుండలో నీళ్లు తాగిన మన పూర్వీకులు వంద సంవత్సరాలకు పైగా జీవించారు. ప్లాస్టిక్ సీసాల్లో నీళ్లు తాగుతున్న మన ఆయుష్షు మాత్రం రోజురోజుకు తగ్గిపోతోందన్నారు తెలుగు అధ్యాపకుడు నారాయణ

వ్యాధులబారిన పడతాం

పరశురామ్‌ని రఘు మార్చగలడా..?

ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు, విద్యార్థులు

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

హంచనహాల్ (విడపనకల్లు): ప్లాస్టిక్ వల్ల భూమి కలుషితమై మానవాళికి పెనుముప్పుగా మారుతోందని సైన్స్ ఉపాధ్యాయురాలు మీరాబాయి పేర్కొన్నారు. మండల పరిధిలోని హంచనహాల్ గ్రామంలో ప్లాస్టిక్ నిషేధంపై 'ఈనాడు' ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయురాలు ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు రమాదేవి, అలివేని, మహిళలు ప్లాస్టిక్ కవర్లు నిషేధిస్తామని, ప్లాస్టిక్ లేని గ్రామంగా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేశారు.

మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Date : 04/10/2019 EditionName : ANDHRA PRADESH( ANANTAPUR, URAVAKONDA ) PageNo : 01



మన ఉరవకొండ

అనంతపురం | శుక్రవారం | నవంబర్ | 1 | 2019

సాక్షి

# ఇందిరాగాంధీ, పటేల్ ఆదర్శప్రాయులు

సన్‌రైజస్ పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

జాతీయ ఐక్యతా దినోత్సవ సభలో మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

- ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి
- కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఇందిరాగాంధీకి ఘననివాళి

**ఉరవకొండ:** విభిన్న సంస్కృతులు, ఆచార, సంప్రదాయాలు, పద్ధతులు కలిగిన భారత జాతిని ఐక్యం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర అనితర సాధ్యమని ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ కొనియాడారు. గురువారం జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా డిగ్రీ కళాశాలలో సభ నిర్వహించారు. ఈ సభనుద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత స్వదేశీ సంస్థానాలన్నింటినీ ఆఖండ భారతావనిలో కలపడంలో పటేల్ దృఢ సంకల్పం ఆయనను ఉక్కు మనిషిగా నిలబెట్టిందన్నారు. అనంతరం అధ్యాపకులు, అతిథులు జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో యువజన శాఖ ప్రతినిధులు సునీల్‌కుమార్, భవానీ తదితరులు పాల్గొన్నారు.

**బెళుగుప్ప:** ఇందిరాగాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ ప్రతిష్టను ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింపజేసిన ఆదర్శప్రాయులని, విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకుని ఎదగాలని శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, సన్‌రైజస్ పాఠశాల కరస్పాండెంట్ మారెన్న అన్నారు. గురువారం పటేల్ జయంతి, ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**ఉరవకొండ:** దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ పాటుపడాలని వక్తలు అభిప్రాయపడ్డారు. స్థానిక కవితా హోటల్ సర్కిల్ వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 36వ వర్ధంతి నిర్వహించారు. నాయకులు పాల్తూరు ఆనందరాజు, డీసీసీ సభ్యుడు కవితా మహ్మద్ అధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విఠల్ రుక్మిణి వృద్ధాశ్రమంలో అనాథలకు పాలు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సోనియా శీనా, నాగేంద్ర, మారెన్న తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Fri, 01 November 2019 https://epaper.sakshi.com/c/45260929

# భారతజాతిని ఐక్యం చేయడంలో పటేల్ పాత్ర అనితర సాధ్యం

## -కళాశాలలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

**ఉరవకొండ, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

విభిన్న స ంస్క ృతులు, ఆచార సంప్రదాయాలు, పద్ధతులు కల్గిన భారతజాతిని ఐక్యం చేయడంలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ పాత్ర అనితర సాధ్యమని ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ కొనియాడారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం యువజనశాఖ ఆన్‌సెట్ అనంతపురం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ పునరంకిత దినోత్సవం, జాతీయ ఐక్యతా దినోత్సాన్ని ఘనంగా నిర్వహించారు. సర్ధార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆన్‌సెట్ ప్రతినిధులు డా॥పి.సునీల్‌కుమార్, ఎ.భవానిలు మాట్లాడుతూ ఇందిరాగాంధీ, సర్ధార్ పటేల్‌లను ప్రతిఒక్కరూ స్పూర్తిగా తీసుకోవాలని ముఖ్యంగా యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చరిత్ర అధ్యాపకులు సహదేవుడు మాట్లాడుతూ దృశ్య రూపకంగా పటేల్ జీవితంలో ప్రధాన ఘట్టాలను వివరించారు. పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ దేశానికి స్వతంత్ర్యం వచ్చిన తరువాత స్వదేశీ సంస్థలన్నింటినీ అఖండ భారతావనిలో కలపడంలో పటేల్ ధ ృడ సంకల్పం వారిని ఉక్కు మనిషిగా నిలబెట్టిందన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా॥జి.శైలజ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



ఐక్యతా ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

అనంతపురం వార్త
Fri, 01 November 2019
https://epaper.vaartha.com/c/45261198

# యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న యాన్‌సెట్ ప్రతినిధి



ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఉరవకొండ, అక్టోబరు31:** సర్దార్ వల్లభాయి పటేల్, ఇందిరా గాంధీని యువత స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని యువజన శాఖ యాన్‌సెట్ ప్రతినిధులు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలో వేర్వేరుగా గురువారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఇంది రా గాంధీ, పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ విభిన్న సంస్కృతులు, ఆచార సంప్రదాయాలు కలిగిన భారత జాతిని ఐక్యంగా చేయడంలో పటేల్ పాత్ర అనితర సాధ్యమైందన్నారు. పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి జాతీయ ఐక్య తా ప్రతిజ్ఞ చేశారు. జూనియర్ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ చంద్రమోహన్ మాట్లా డుతూ సర్దార్ వల్లభాయి పటేల్ దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. అదే విధంగా భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సర్దార్‌వల్లభాయి పటేల్ జయంతిని నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పటేల్ స్ఫూర్తితో ఆర్టికల్370 రద్దు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. భజరంగ్ దళ్ నాయకులు పవన్, శివశక్తి సభ్యులు మారెన్న, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ ఆశయాలను నెరవేరుద్దాం

**ఉరవకొండ:** ఇందిరా గాంధీ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాటుపడాలని ఆ పార్టీ నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆనందరాజు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో ఇందిరాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్, మహమ్మద్, శీన తదితరులు పాల్గొన్నారు.

**బెళుగుప్ప :** దేశానికి ఎన్నో సేవలందించిన మహనీయులను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు రాణించాలని సన్‌రైజర్ పాఠశాల కరస్పాండెంట్ మారెన్న తెలిపారు. స్థానిక సన్‌రైజర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి, మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభాయిపటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు నివాళి అర్పించారు. ప్రిన్సిపాల్ అనురాధ, సిబ్బంది జయవర్ధన్, గంగాధర, సతీష్, సంధ్య, శైలజ, మణి, విశాల, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Fri, 01 November 2019
https://epaper.andhrajyothy.com/c/45253548

ఈనాడు
epaper.eenadu.net

# సర్దార్ పటేల్ సేవలు చిరస్మరణీయం



ప్రసంగిస్తున్న ఆన్‌సెట్ మేనేజరు సునీల్‌కుమార్



శివశక్తి ఆధ్వర్యంలో ర్యాలీ




మాట్లాడుతున్న ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ చంద్రమోహన్

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** దేశాన్ని ఐక్యంగా నిలపడంలో సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ పాత్ర అనితర సాధ్యమని జిల్లా యువజనశాఖ(ఆన్‌సెట్) మేనేజరు సునీల్‌కుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం కళాశాలలో పటేల్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించిన ఆయన దేశాన్ని ఐక్యం చేయడంలో కీలకంగా వ్యవహరించారని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు, యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. పటేల్ జీవిత చరిత్రను చరిత్ర అధ్యాపకుడు సహదేవుడు ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. అంతకు ముందు వారు పటేల్, ఇందిరాగాంధీ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆన్‌సెట్ ప్రతినిధి భవాని, కళాశాల వైస్‌ప్రిన్సిపల్ శైలజ, అధ్యాపకులు సూగప్ప, ఓబుళేసు, నారాయణ, రాజేష్ పాల్గొన్నారు.

● ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో పటేల్ జయంతి వేడుకలను ఎన్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన జీవిత చరిత్ర గురించి ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ వివరించారు. అధ్యాపకుడు ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● పటేల్ జయంతి సందర్భంగా గురువారం పట్టణంలో శివశక్తి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు. శివశక్తి ప్రతినిధులు మారెన్న, ఎర్రిస్వామి, భజరంగ్‌దళ్ ప్రతినిధి పవన్, ఏబీవీపీ ప్రతినిధి శివ పాల్గొన్నారు.

**కూడేరు, న్యూస్‌టుడే:** సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ జయంతిని ఎంపీడీవో సౌజన్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వెలుగు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి ఎన్‌ఆర్‌జీఎస్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీవో పోలేరయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



కూడేరులో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు

## మహనీయుల అడుగు జాడల్లో నడవాలి

**బెళుగుప్ప, న్యూస్‌టుడే:** దేశ సేవకు కృషి చేసిన మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని సన్‌రైజర్స్ పాఠశాల కరస్పాండెంట్ మారెన్న పేర్కొన్నారు. పాఠశాలలో గురువారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి, ఉక్కు మనిషి సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

Date : 01/11/2019 EditionName : ANDHRA PRADESH( ANANTAPUR, URAVAKONDA ) PageNo : Page 02

మన ఉరవకొండ

అనంతపురం | బుధవారం | నవంబర్ | 27 | 2019 సాక్షి

# ప్రజాస్వామ్య స్ఫూర్తి.. రాజ్యాంగ కీర్తి

ఉరవకొండ: పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలల్లో మంగళవారం 70వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో అధికారులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహత్మ డిగ్రీ కళాశాలలో విద్యాసంస్థల డైరెక్టర్ మోహిద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో రాజ్యాంగం గొప్పదనాన్ని వివరించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సభలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాజ్యాంగం అంటే నియమాల సారం అని ప్రభుత్వాలన్నీ రాజ్యాంగం ప్రకారం పరిపాలన చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శైలజ, అధ్యాపకులు గోపాల్‌రెడ్డి, సహదేవుడు, సూగప్ప, హరిప్రసాద్, రాజేష్‌లు పాల్గొన్నారు.



ఉరవకొండ తహసీల్దార్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న రెవెన్యూ అధికారులు

**ఘనంగా రాజ్యాంగ దినోత్సవం**

కూడేరు: మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో, ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గల అంబేడ్కర్ విగ్రహం వద్ద వివిధ రాజకీయ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అంబేడ్కర్ చిత్ర పటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీ-బ్లాక్ అధ్యక్షుడు శివరాంపేట ఆంజనేయులు, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్నలు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉన్న భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకుడు రమణ, దళిత బహుజన సంఘాల నాయకులు ఆంజనేయులు, సంజప్ప తదితరులు పాల్గొన్నారు.

**అంబేడ్కర్‌కు ఘన నివాళి**

వజ్రకరూరు: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి మండలస్థాయి అధికారులు, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలరామాంజనేయులు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వడ్డె రఘురాములు, ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బెంజిమెన్, మాజీ సర్పంచు దాసరిగోవిందు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ నల్లబోతుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక గ్రంథాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి మునెమ్మ, జేవీవీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యాయుడు మమబూబ్‌బాషా, పాఠకులు పాల్గొన్నారు.

**రాజ్యాంగ దినోత్సవం**

విడపనకల్లు: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు నిర్మలాదేవి, సీఎస్ డీటీ నజీర్ బాషా, ఆర్ఐలు గోవిందురెడ్డి, అశ్వర్థనారాయణ, వీఆర్వోలు పెద్దయ్య, సుబ్బారావు, మస్తాన్, నాగిరెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Wed, 27 November 2019
https://epaper.sakshi.com/c/46208329


ఈనాడు
రాజ్యాంగమే ప్రజల రక్షణ కవచం
ఘనంగా రాజ్యాంగ దినోత్సవం
Date : 27/11/2019 EditionName : ANDHRA PRADESH( ANANTAPUR, URAVAKONDA ) PageNo : 01

ఈనాడు
epaper.eenadu.net



మాట్లాడుతున్న ఉప ప్రిన్సిపల్ శైలజ

## ప్రతి ఒక్కరికీ అవగాహన ముఖ్యం

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** మనిషి జీవితాన్ని అంధకారంలోకి నెట్టే ఎయిడ్స్ మహమ్మారిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప ప్రిన్సిపల్ శైలజ పేర్కొన్నారు. ఆ కళాశాలలో ఎయిడ్స్ డే సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. నిశ్శబ్దాన్ని వీడి విస్తృతంగా చర్చించుకోవడం ద్వారా ఎయిడ్స్ బారినపడే వారి సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. దీనికి సంబంధించి పలు అంశాలను వివరించారు. కళాశాల అధ్యాపకులు గోపాల్‌రెడ్డి, ఓబుళేసు, సహదేవుడు, సూగప్ప, ఎన్‌ఎస్‌ఎస్ పీవోలు హరిప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

Date : 02/12/2019 EditionName : ANDHRA PRADESH ( ANANTAPUR, URAVAKONDA ) PageNo : Page 02

# ఎయిడ్స్ మహమ్మారిని పారదోలుదాం




**మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ**

**ఉరవకొండ:** ఎయిడ్స్ మహమ్మారిని పారదోలి ఎయిడ్స్ రహిత దేశంగా మారుద్దామని ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ పిలుపునిచ్చారు. స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎయిడ్స్‌పై ఎన్నో చైతన్య కార్యక్రమాలను ప్రభుత్వాలు చేపడుతున్నా ప్రజల్లో చైతన్యం కొరవడిందన్నారు. విద్యార్థులు కూడా గ్రామాల్లో ఎయిడ్స్ మహమ్మారి పట్ల చైతన్యం కలిగించాలన్నారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అసురక్షిత లైంగిక సంబంధాలు ఎయిడ్స్‌కు దారితీస్తాయని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ హరిప్రసాద్, రాజేష్‌లు పాల్గొన్నారు.

సాక్షి అనంతపురం Mon, 02 December 2019
https://epaper.sakshi.com/c/46409379

వార్త
సోమవారం, 2 డిసెంబర్ 2019

# ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ

**తనకల్లు, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** సమాజ
భాగస్వామము, అవగాహనే ఎయిడ్స్‌కు పరిష్కా
రమని కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా
ధికారి డా. వెంకటరమణ పేర్కొన్నారు. ఆయన
మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే ఏ
సంక్షేమ కార్యక్రమం అయినా విజయవంతం
అవుతుందని అందుకు అంద రూ ఆయా అంశాల
పట్ల అవగాహన ఏర్పరచుకో వాలని సూచించారు.
ఆరోగ్య విస్తరణ అధికారి ఓబులేసు, ఆరోగ్య
పర్యవేక్షకులు ఇర్ఫాన్ బాషా, మురళీ, హెల్త్
ప్రొవైడర్‌లు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు
పాల్గొన్నారు. **కదిరి లో :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్స
వానికి వ్యతిరేఖంగా జనజాగృతి ఆధ్వర్యంలో
ర్యాలీని ప్రారంభించారు. ఆదివారం స్థానిక ఏరి
యా ప్రభుత్వ ఆసుపత్రిలో డిఎస్పి షేక్‌లాల్ అహ్మ
ద్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఎయి
డ్స్ వల్ల కలిగే నష్టాలను, ఎయిడ్స్ సోకినవారికి
ఏవిధంగా మనోధైర్యాన్ని కల్పించాల్సిన వంటి
అంశాలపై వివరించారు. **గుత్తి, లో :** నివారణే
తప్పా చికిత్సకు అవకాశం లేని ఎయిడ్స్ వ్యాధి
పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని వక్తలు పిలు
పునిచ్చారు. హ్యాండ్స్, వైద్యఆరోగ్యశాఖ ఆధ్వ
ర్యంలో ప్రభుత్వాసపత్రిలో ఆదివారం అంతర్జా
తీయ ఎయిడ్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం
చారు. హాండ్స్ మేనేజర్ రమేష్, ఎంఎండిసి కన్వీ
నర్ మక్బుల్ మాట్లాడుతూ హెచ్ఐవి నిర్ధారణ
అయిన రోగులకు ప్రభుత్వం మందులు ఉచితంగా
అందచేస్తుందన్నారు. **ఉరవకొండలో :** ఈ శతా
బ్ధంలోనే అత్యంత భయంకరమైన వ్యాధి ఎయిడ్స్
అని దానిగుర్చి విద్యార్థులు అవగాహన కలిగివుండి
ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను
చైతన్యపర్చాలని ఉప ప్రిన్సిపాల్ డా॥జి.శైలజ
పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నియంత్రణ
దినోత్సవం సందర్భంగా పట్టణంలోని స్థానిక
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివార ం ఎన్ఎస్ఎస్
ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు
జరుగగా ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా హాజరుకాగా
సీనియర్ అధ్యాపకులు ఎం.వి.గోపాల్‌రెడ్డి, చరిత్ర



జెండా ఊపి ప్రారంభిస్తున్న డిఎస్పి

అధ్యాపకులు డి.సహదేవుడు, రాజనీతిశాస్త్ర
అధ్యాపకులు నాగప్పలు అతిథులుగా హాజర
య్యారు. వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వాధిపట్ల
కొన్ని మూఢనమ్మకాలు నేటికీ గ్రామీణుల్లో ఉన్నా
యని వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత అంద
రిపై ఉందన్నారు. ఎయిడ్స్ వ్యాధిని నియంత్రించ
వచ్చని ఈ వ్యాధి ప్రధానంగా అక్రమ లైంగిక సం
బంధాలు, రక్తమార్పిడి, వలన సంక్ర మిస్తుం
దన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎస్.
హరిప్రసాద్, కె.ఎం.రాజేష్ తదితరులు
పాల్గొన్నారు.

అనంతపురం వార్త Mon, 02 December 2019
https://epaper.vaartha.com/c/46504910

# ‘ఏకాగ్రతే విద్యార్థుల ఉన్నతికి తొలిమెట్టు’

**ఉరవకొండ, డిసెంబరు03:** ఏకాగ్రతతో చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని ప్రముఖవక్త, క్రియేటివ్ కృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని డిగ్రీ కళాశాలలో మంగళవారం ఆర్డీటీ ఆధ్వర్యంలో మోటివేషనల్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ రామకృష్ణ అధ్యక్షత వహించారు. కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలెప్‌మెంట్, కెరియర్ గైడెన్స్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్డీటీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ నాయుడు, రీజనల్ డైరెక్టర్ లక్ష్మణరావు, వైస్‌ప్రిన్సిపాల్ శైలజ, వజ్రకరూర్ ఎంఈవో ఎర్రిస్వామి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న క్రియేటివ్ కృష్ణ

er.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి Wed, 04 December 2019
https://epaper.andhrajyothy.com/c/46488300

ఈనాడు
epaper.eenadu.net

# ధైర్యంతోనే విజయం సాధ్యం

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** విద్యార్థులు, యువత ఏ అంశంలో రాణించాలనుకున్నా ముందుగా అందులో తాము ప్రతిభ చూపగలమన్న ధైర్యం ఉండాలని మానసిక విషయ నిపుణుడు క్రియేటర్ కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఆర్డీటీ వివిధ అంశాలపై చైతన్య సదస్సును నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యి మాట్లాడారు. ప్రతిభ ఉన్నవారిలోని భయాందోళన ఎదుటి వారి విజయానికి సోపానంగా మారుతుందన్నారు. వారు సాధించాలనుకున్న అంశంలో ముందుగా భయాన్ని వీడాలని సూచించారు. ఎక్కడైనా ధైర్యమే కొండంత అండ అనే విషయాన్ని గుర్తించాలన్నారు. పరీక్షల సమయంలోనూ, ముఖాముఖి కార్యక్రమాల్లోనూ మనస్సులో ఆందోళనకు అవకాశం ఇవ్వరాదని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఉప ప్రిన్సిపల్ శైలజ, ఆర్డీటీ విద్యా విభాగం డైరెక్టరు చంద్రశేఖర్ నాయుడు, ఆర్డీ లక్ష్మణరావు, ఏటీఎల్ సుశీల, ఎస్టీఎల్ నరసింహులు, డిగ్రీ కశాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.




అవగాహన కల్పిస్తున్న క్రియేటర్ కృష్ణ

Date : 04/12/2019 EditionName : ANDHRA PRADESH( ANANTAPUR, URAVAKONDA ) PageNo : 02

[redacted]



**ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దిశ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్న అధ్యాపకులు, విద్యార్థినులు**

**ఉరవకొండ** : హైదరాబాద్‌లోని షాద్‌నగర్ వద్ద దిశపై అత్యాచారం, హత్య జరిగిన ప్రదేశంలోనే నలుగురు నిందితులను పోలీసులు శుక్రవారం ఎన్‌కౌంటర్ చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. దుండగులను ఎన్‌కౌంటర్ చేయడం సరైనదే అంటూ మహిళలు, విద్యార్థినులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో దిశకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, వైఎస్ ప్రిన్సిపాల్ శైలజ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ హరి మాట్లాడుతూ భవిష్యత్‌లో మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా దిశ హత్యకేసు నిందితులను ఎన్‌కౌంటర్ చేయడం సబబే అని తెలిపారు. అనంతరం విద్యార్థినులు, అధ్యాపకులు దిశ మృతికి రెండు నిమిషాల పాటు సంతాపం తెలిపారు.

**ఇంటర్ విద్యార్థినుల ర్యాలీ**

దిశ హత్యకేసులో నిందితులను ఎన్‌కౌంటర్

## ఎన్‌కౌంటర్‌ను స్వాగతిస్తున్నాం



దిశపై లైంగిక దాడికి పాల్పడి హతమార్చిన నిందితులు పారిపోతుండగా పోలీసులు వారిని ఎన్‌కౌంటర్ చేయడం సరైన నిర్ణయం. తెలంగాణ పోలీసులకు నిజంగా హ్యాట్సాఫ్ చెబుతున్నా. నలుగురు నిందితులు ఎన్‌కౌంటర్ అయ్యారని తెలుసుకుని దేశంలో పండుగ వాతావరణం నెలకొంది. – **శిరీష, బీకాం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉరవకొండ**

సాక్షి
Sat, 07 December 2019
https://epaper.sakshi.com/c/46588287

ఈనాడు
epaper.eenadu.net



ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నివాళులు అర్పిస్తున్న విద్యార్థినులు

## దిశ మృతికి నివాళి

మానవ మృగాల చేతిలో బలైన దిశ మృతి అందరినీ బాధించిందని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ శుక్రవారం ఆ కళాశాలలో విద్యార్థినులు, అధ్యాపకులు నివాళులు అర్పించారు. ఇలాంటి ఘటనల నుంచి విద్యార్థినులు అనేక విషయాలు తెలుసుకోవాలన్నారు. వారు ఎక్కడికి వెళ్లినా కనీస జాగ్రత్తలను పాటించాలని సూచించారు. ఈ విషయాల్లో ఎలాంటి అలసత్వానికి అవకాశం ఇవ్వరాదన్నారు. కార్యక్రమంలో ఓబుళేసు, శ్రీనివాసులు, నారాయణ, విజయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ పీవో హరిప్రసాద్, జేకేసీ శిక్షకుడు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

Date : 07/12/2019 EditionName : ANDHRA PRADESH ( ANANTAPUR, URAVAKONDA ) PageNo : 01

# డిగ్రీ కళాశాలలో ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

**ఉరవకొండ, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రపంచ మానవహక్కుల దినోత్సవం ఘనంగా జరిగింది. కళాశాల రాజనీతిశాస్త్ర, చరిత్ర విభాగాలతోపాటు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మానవహక్కుల పరిరక్షణకు దేశంలో ఎన్ఎహెచ్ఆర్సీను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేతగాని, సంస్థల చేతగాని, ఒకరి హక్కులకు భంగం కలిగితే వారు ఎన్హెచ్ఆర్సీ ద్వారా న్యాయం పొందవచ్చునని తెలిపారు. ప్రపంచ మానవహక్కుల చట్టానికి మూలం మాగ్నాకార్టా అని తెలియజేశారు. రాజనీతి శాస్త్ర, చరిత్ర అధ్యాపకులు డి.నూగప్ప, సహదేవుడు, ఎన్ఎస్ఎస్ పీఓ ఎస్.హరిప్రసాద్,ఆంగ్ల అధ్యాపకులు టి.నారాయణ, పి.రాధిక పాల్గొన్నారు.

అనంతపురం వార్త
Wed, 11 December 2019
https://epaper.vaartha.com/c/46734352

# మానవ హక్కుల రక్షణకు కృషి చేయాలి

ఉరవకొండ: ప్రభుత్వాలు మానవ హక్కుల రక్షణకు కృషి చేయాలని ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ కోరారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా రాజనీతి, శాస్త్ర విభాగం, చరిత్ర విభాగం, ఎన్ఎస్ఎస్ అధ్వర్యంలో సభ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సూగప్ప, సహదేవుడు, నారాయణ, రాధిక, ఎన్ఎస్ఎస్ పీఓ హరిప్రసాద్ పాల్గొన్నారు.

సాక్షి అనంతపురం
Wed, 11 December 2019
https://epaper.sakshi.com/c/



# ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

ఉరవకొండ,డిసెంబరు10: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కోసం దేశంలో ఎన్‌హెచ్‌ఆర్‌సీని ఏ ర్పాటు చేయడం జరిగిందన్నారు. మానవ హక్కుల ప్రాధాన్యత, ఉల్లంఘన గురించి తెలియజేశారు. మానవ హక్కుల చట్టానికి మాగ్నాకార్టా అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుగప్ప, సహదేవుడు, హరిప్రసాద్, నారాయణ, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 11 December 2019
https://epaper.andhrajyothy.com/c/46734296

ఈనాడు
epaper.eenadu.net

# హక్కుల పరిరక్షణతోనే స్వేచ్ఛా జీవనం

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** ఒకరి హక్కులను, మరొకరు హరించడం చట్టరీత్యా నేరంగా పరిగణించబడుతారని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, రాజనీతి శాస్త్రం అధ్యాపకుడు సూగప్ప, చరిత్ర అధ్యాపకుడు సహదేవుడు పేర్కొన్నారు. మంగళవారం ఆ కళాశాలలో రాజనీతి శాస్త్రం, చరిత్ర, ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. మన రాజ్యాంగం మనిషి స్వేచ్ఛ జీవనానికి అనుగుణంగా వివిధ హక్కులను కల్పించిందన్నారు. భూమిపై జన్మించిన ప్రతి ఒక్కరూ సమానమన్నది ఐక్యరాజ్య సమితి ఆశయం అన్నారు. 1948లో ఆ దిశగా ఐరాస తీర్మానించి, ఏటా మానవ హక్కుల దినోత్సవం నిర్వహించేలా చొరవ చూపిందన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పీవో రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రామకృష్ణ

Date : 11/12/2019 EditionName : ANDHRA PRADESH ( ANANTAPUR, URAVAKONDA ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

# అమరజీవి త్యాగం మరువలేనిది

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** ఆంధ్ర రాష్ట్రం అవతరణలో పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ అన్నారు. కళాశాలలో శుక్రవారం అమరజీవి వర్ధంతిని తెలుగు, ఆంగ్ల మాధ్యమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రానికి సరైన రాజధాని లేకపోవడంతో పాటు అభివృద్ధి విషయంలోనూ అనేక ఇబ్బందులు తలెత్తున్నాయని చెప్పారు.




మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రామకృష్ణ

కార్యక్రమంలో తెలుగు, ఆంగ్ల అధ్యాపకులు నారాయణ, ఎన్ఎస్ఎస్ పీవోలు హరిప్రసాద్, రాజేష్ పాల్గొన్నారు.

Date : 14/12/2019 EditionName : ANDHRA PRADESH( ANANTAPUR, URAVAKONDA )
PageNo : 01

# పొట్టి శ్రీరాములును స్ఫూర్తిగా తీసుకోవాలి

**ఉరవకొండ:** పొట్టి శ్రీరాములు దీక్షా, దక్షత, తాగ్యనిరతి, నిస్వార్థ దేశోద్ధారణ మనకు ఆదర్శనీయమని, పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు పొట్టి శ్రీరాములు వర్ధంతి సభ నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి సభలో ప్రిన్సిపాల్ మాట్లాడారు. అనితర సాధ్యమైన ఆత్మబలిదానం ద్వారా పొట్టి శ్రీరాములు మనకు ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించి పెట్టారన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు నారాయణ, టి.నారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు హరిప్రసాద్, రాజేష్ పాల్గొన్నారు.



పొట్టి శ్రీరాములు వర్ధంతి సభలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

సాక్షి Sat, 14 December 2019
https://epaper.sakshi.com/c/46843642



# 'పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువలేనివి'

పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్

ఉరవకొండ, డిసెంబరు13: ఆంధ్ర రాష్ట్రానికి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలు మరువలేనివని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు నారాయణ, డీ నారాయణ, హరిప్రసాద్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 14 December 2019
https://epaper.andhrajyothy.com/c/46844035

# ‘చట్టాలపై అవగాహన అవసరం’




ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

**ఉరవకొండ,డిసెంబరు19:** చట్టాలపైన విద్యార్థులు అవగాహన కలిగిఉండాలని ప్రిన్సిపా ల్ రామకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్డీటీ, డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ శైలజ, ఆర్డీటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 20 December 2019
https://epaper.andhrajyothy.com/

ఈనాడు
epaper.eenadu.net

# చదువుతోనే ఉత్తమ భవిష్యత్తు




ప్రదర్శనగా వెళ్తున్న విద్యార్థినులు

**ఉరవకొండ:** బాలికలు చక్కగా చదువుకోవడంతో పాటు, వారికి ఉన్న హక్కులపై చైతన్యం కలిగి ఉంటే ఉన్నతమైన భవిష్యత్తు సొంతం అవుతుందని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప ప్రిన్సిపల్ శైలజ, ఆర్డీటీ ఏటీఎల్ సుశీల పేర్కొన్నారు. బాలికల చదువు ప్రాముఖ్యతను, వారికి ఉన్న హక్కులను తెలియజేస్తూ గురువారం డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఆర్డీటీ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. గడియారం స్తంభం సమీపంలో ప్రధాన రహదారిపై మానవహారంగా ఏర్పడి చదువు ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఆర్డీటీ ఎస్టీఎల్ నరసింహులు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 20/12/2019 EditionName : ANDHRA PRADESH ( ANANTAPUR, URAVAKONDA ) PageNo : Page 01

# అమ్మాయిల చదువుతోనే దేశాభివృద్ధి సాధ్యం

- ఆర్‌డీటీ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల విద్యార్థినుల ర్యాలీ

**ఉరవకొండ:** ప్రతి ఇంట్లో అమ్మాయిలను చదవించి వారిని ప్రయోజకులను చేసినపుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్‌డీటీ ఎస్టీఎల్ నరసింహులు, ఏటీఎల్ సుశీలమ్మ తెలిపారు. గురువారం ఆర్‌టీడీ అధ్వర్యంలో ఆడపిల్లల విద్య, భ్రూణ హత్యలు, గృహహింస, అమ్మాయిలపై అత్యాచారాలు తదితర వాటిపై ప్రజలను చైతన్యం చేయడానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ మాట్లాడుతూ రాష్ట్రంలో అమ్మాయిలపై అత్యాచారాలను నిరోధించడానికి అద్భుతమైన 'దిశ' చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. విద్యార్థినులు మహిళా చట్టాలపై అవగాహన పెంచుకుని, వాటి గురించి తెలియని వారికి వివరించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు గోపాల్‌రెడ్డి, రాధిక, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ హరి పాల్గొన్నారు.



**విద్యార్థినుల ర్యాలీని ప్రారంభిస్తున్న కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శైలజ**

సాక్షి అనంతపురం
Fri, 20 December 2019
https://epaper.sakshi.com/c/47066478

## ప్రజాస్వామ్యానికి బలం.. ఓటు



**ఉరవకొండ, న్యూస్‌టుడే:** ఓటు హక్కు వినియోగంతో ప్రజాస్వామ్యం బలపడుతుందని, అభ్యర్థి ఎంపిక విధానంలో మార్పు రావాలని యువత ముక్తకంఠంతో చెబుతోంది. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని 'ఈనాడు' ఆధ్వర్యంలో 100 మంది యువ ఓటర్లతో వివిధ అంశాలపై సర్వే నిర్వహించారు. వారు తమ అభిప్రాయాలను ఇలా వ్యక్తం చేశారు.




**1. ఓటు హక్కుపై అవగాహన ఉందా?**
ఉంది: 60
లేదు: 05
అంతంత మాత్రం: 35




**2. ఓటు హక్కును వినియోగించుకుంటున్నారా?**
అవును: 44
కాదు: 36
అప్పటి పరిస్థితి మేరకు: 20




**3. ఓటుతో ప్రజాస్వామ్యం బలపడుతుందని భావిస్తున్నారా?**
అవును: 99
కాదు: 01
కొంత వరకు: 00

**4. ఓటరు చైతన్యంలో మీరు భాగస్వాములవుతారా?**
అవును: 82 కాదు: 00 కొంత వరకు: 18







**5. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి ఎంపిక విధానం సరిగ్గానే ఉందని భావిస్తున్నారా?**
అవును: 00 కాదు: 100 మార్పు రావాలి: 00



**ప్రజాస్వామ్యానికి పునాది**

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో యువతకు ఓటు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఉరవకొండ సీఐ వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ గోపాల్‌రెడ్డి, విడపనకల్లు ఎస్సై గోపి, ఆ కళాశాల అధ్యాపకులు సూగప్ప, సహదేవుడు, తదితరులు పాల్గొన్నారు.

# Govt. Degree College, Uravakonda

# Anantapuramu Dist.

# PIN: 515812

# NSS UNIT-II

# NEWS PAPER CLIPPINGS

# 2019-2020

Dr. K. M. Rajesh

(NSS Programme Officer)

Dr. G. Rama Krishna

(Principal)